ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 05.12.2024 సమయం . 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బిజెపి ఎంపి నిషికాంత్ దూబే కాంగ్రెస్ అగ్రనేతలపై , సంభాల్ హింసాకాండపై చేసిన ఆరోపణల నేపథ్యంలో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది.
2. ప్రకృతి వైపరీత్యాలు , వాతావరణ మార్పులు , సహజ వనరుల దుర్వినియోగం వంటి సవాళ్ల నుండి రైతులను రక్షించడానికి కొత్త ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.
3. మహారాష్ట్రలో ఇద్దరు కొత్త ఉప ముఖ్యమంత్రులు అయిన శివసేనకు చెందిన ఏక్‌నాథ్ షిండే, ఎన్‌సిపి నేత అజిత్ పవార్‌లతో కలిసి బిజెపి నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.
4. ఈరోజు ఇస్రో సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి PSLV C 59 రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించింది.

**EVE PARLIAMENT**

బిజెపి ఎంపి నిషికాంత్ దూబే కాంగ్రెస్ అగ్రనేతలపై , సంభాల్ హింసాకాండపై కొన్ని ఆరోపణలు చేయడంతో జరిగిన విపక్షాల రగడ నేపథ్యంలో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. జీరో అవర్‌లో, ఒక ఫ్రెంచ్ వార్తా కథనాన్ని దూబే ఉటంకిస్తూ, ఇటువంటి శక్తులు భారత పార్లమెంటును, దేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో సహా కాంగ్రెస్ నేతలు, మరికొందరు ప్రతిపక్ష నేతలు తమ సామాజిక మాధ్యమ వేదిక ద్వారా ఇలాంటి కథనాలు పోస్ట్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాగా, కాంగ్రెస్, డిఎంకె, ఇతర సభ్యులు ఒక ప్రముఖ వ్యాపార వర్గానికి

వ్యతిరేకంగా వచ్చిన లంచం ఆరోపణలపై, సంభాల్ హింసపై సభలో గందరగోళం సృష్టించడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటలకు, తర్వాత 3 గంటలకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 3 గంటలకు సభ సమావేశమైనప్పుడు , రైల్వే మంత్రి అశ్విని వైష్ణ వ్ రైల్వే (సవరణ) బిల్లు , 2024పై సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించారు , అయితే ప్రతిపక్ష ఎంపీలు గందరగోళాన్ని కొనసాగించారు దీంతో సభ రేపటికి వాయిదా పడింది. కాగా, రాజ్యసభలో కూడా ఫ్రెంచ్ వార్తా కథనంపై గందరగోళం చెలరేగింది. జీరో అవర్ సమయంలో , బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది దేశ ప్రయోజనాలపై విదేశాల నుంచి అనుమానాస్పద దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఈ అంశాన్ని లేవనెత్తారు. గత మూడేళ్లలో పార్లమెంటు సమావేశాలు జరిగినప్పుడల్లా ఇలాంటి వార్తలు వస్తున్నాయన్నారు. భారతదేశం విక్షిత్ భారత్‌గా మారాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పటి నుండి, అనేక విదేశీ కార్యకలాపాలు భారతదేశ ఆర్థిక , నైతిక, సామాజిక అంశాలను లక్ష్యంగా చేసుకున్నాయని ఆయన అన్నారు. త్రివేది ఈ సమస్యను లేవనెత్తినప్పుడు, ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ఇది తీవ్రమైన విషయమని అంటూ నిర్ణీత సమయానికి మించి మాట్లాడటానికి అనుమతించారు. ఈ నిర్ణయంపై విపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయగా, విపక్ష సభ్యులను కూడా మాట్లాడేందుకు అనుమతిస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారు . దీంతో గందరగోళ వాతావరణం నెలకొనడంతో ఛైర్మన్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఎగువ సభ కార్యకలాపాలు ఇంకా కొనసాగుతున్నాయి.

NSD

**RS-VAYUYAN VIDHEYAK**

రాజ్యసభ ఈరోజు భారతీయ వాయుయన్ విధేయక్ 2024 బిల్లు పై చర్చను పునఃప్రారంభించింది. ఈ ఏడాది వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది. విమానాల రూపకల్పన , తయారీ, నిర్వహణ, అమ్మకం, ఎగుమతి లేదా దిగుమతులపై నియంత్రణ, విమాన కార్యకలాపాల భద్రతకు సంబంధించిన నిబంధనలను రూపొందించడానికి

ఈ బిల్లు కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. విమాన ప్రమాదం లేదా ఇతర సంఘటనలపై దర్యాప్తు జరిపేందుకు నిబంధనలను రూపొందించడానికి ప్రభుత్వానికి అధికారం కల్పించడం కూడా ఈ బిల్లు లక్ష్యం. ఈ సందర్భంగా చర్చలో పాల్గొన్న బీజేపీకి చెందిన శంభు శరణ్ మాట్లాడుతూ.. విమానయాన రంగంలో చాలా అభివృద్ధి జరిగిందని అన్నారు. 2014లో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 ఉండగా, 2024 నాటికి 157కు పెరిగిందని, గత పదేళ్లలో దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య రెట్టింపు అయిందని శరణ్ అన్నారు. కాగా, గత మంగళవారం ఈ బిల్లును ప్రతిపాదిస్తూ... పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చట్టబద్ధమైన ఫ్రేమ్‌వర్క్ తో పౌర విమానయాన పరిశ్రమకు సహాయపడే విమానాల రూపకల్పన, తయారీ, నిర్వహణ, తదితర అంశాలు ఈ బిల్లులో ఉన్నాయని అన్నారు.

NSD

**PRESIDENT-ODISHA**

ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు, సహజ వనరుల దుర్వినియోగం వంటి సవాళ్ల నుండి రైతులను రక్షించడానికి ప్రస్తుత కాలానికి అనుగుణంగా కొత్త ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ , రిమోట్ సెన్సింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నానో టెక్నాలజీని తప్పనిసరిగా వినియోగించి వ్యవసాయం, వ్యవసాయ రంగం సాధికారత సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్తల ను కోరారు. ఈ ఉదయం భువనేశ్వర్‌లో ఒడిశా వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞాన విశ్వ విద్యాలయం 40వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, వ్యవసాయ శాస్త్రవేత్తలు భూమి ఆరోగ్యం, పర్యావరణం, భూసార పరిరక్షణ, సహజ వనరుల సక్రమ వినియోగంపై దృష్టి సారించాలని , దేశానికి కొత్త ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. గత కొన్ని దశాబ్దాల్లో భారతదేశం వ్యవసాయ రంగంలో అద్భుతమైన వృద్ధిని సాధించిందని , ఇతర దేశాలకు ఆహార ధాన్యాలు , వ్యవసాయ పరికరాలను ఎగుమతి చేస్తోందని అన్నారు.

NSD

**REV EVE MAHA-SWEARING-IN EARLY**

మహారాష్ట్రలో ఇద్దరు కొత్త ఉప ముఖ్యమంత్రులు అయిన శివసేనకు చెందిన ఏక్‌నాథ్ షిం దే, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నేత అజిత్ పవార్‌లతో కలిసి బిజెపి నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ఈరోజు రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-శివసేన-ఎన్‌సీపీ కూటమి 288 స్థానాలకు గాను 230 స్థానాలను కైవసం చేసుకుని అఖండ విజయం సాధించిందించగా, ఈరోజు ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో జరిగిన ప్రమాణస్వీకారోత్సవంలో మహారాష్ట్ర గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ ముఖ్యమంత్రి , ఇద్దరు ఉపముఖ్యమంత్రులతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీనియర్ కేంద్రమంత్రులు, గవర్నర్‌లు, ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు , పార్టీ అధికారులు , మహాయుతి నేతలు ఈ వేడుకకు హాజరయ్యారు.

NSD

**REV EVE ISRO - PSLV C59 LAUNCH**

ఈరోజు ఇస్రో శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి PSLV C 59 రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించింది. అత్యంత దీర్ఘవృత్తాకార కక్ష్యలోకి PROBA 3 వ్యోమనౌకను ప్రవేశపెట్టారు. ఇది శ్రీహరికోట స్పేస్‌పోర్ట్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి సాయంత్రం నాలుగున్నర గంటలకు రాకెట్ నింగి లోకి ఎగిసింది. ఈ ప్రయోగం తర్వాత, ఇస్రో ప్రతనిధులు సామాజిక మాధ్యమంలో మాట్లాడుతూ, PSLV-C59 విజయవంతంగా గగనతలంలోకి దూసుకెళ్లిందని, ISRO సాంకేతిక నైపుణ్యంతో న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ నేతృత్వంలోని గ్లోబల్ మిషన్ ప్రారంభానికి ఇది గుర్తని, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ సంచలనాత్మక PROBA-3 ఉపగ్రహాలని గగనతలంలోకి పంపారని తెలిపారు.

NSD

**PM BHUTAN**

భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్ , మహారాణి జెట్సన్ పెమా వాంగ్‌చుక్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలు సుకున్నారు. ఈ సమావేశంలో , భూటాన్ పురోగతి, ప్రాంతీయ అభివృద్ధి పట్ల జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్ సారించిన దృష్టి కోణాన్ని

నరేంద్రమోదీ మెచ్చుకున్నారు. భారత్ , భూటాన్ మధ్య ప్రత్యేకమైన , శాశ్వతమైన భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని సామాజిక మాధ్యమం ద్వారా ప్రధానమంత్రి తెలియజేశారు . భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, క్వీన్ జెట్సన్ పెమా వాంగ్‌చుక్ రెండు రోజుల భారత్ పర్యటన నిమిత్తం ఈ ఉదయం న్యూఢిల్లీ చేరుకున్నారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ విమానాశ్రయంలో వారికి స్వాగతం పలికారు.

NSD

**RUSSIA- N. KOREA TREATY**

గత జూన్‌లో ఉత్తర కొరియా, రష్యా నాయకులు అంగీకరించిన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని మాస్కో ధృవీకరిం చడంతో అది నిన్నటి నుండి అమల్లోకి వచ్చింది. ఉత్తర కొరియా KCNA వార్తా సంస్థ ఈ మేరకు తెలియజేసింది. ఆధిపత్యం లేని బహుళ ధృవ ప్రపంచ క్రమం స్థాపనను వేగవంతం చేయడం ఈ ఒప్పందం లక్ష్యంగా ఉంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ జూన్ లో ప్యోంగ్యాంగ్ పర్యటన సందర్భంగా సంతకం చేసిన ఈ ఒప్పందం ప్రకారం, సాయుధ దురాక్రమణకు వ్యతిరేకంగా సైనిక సహాయం సహాయంతో పరస్పర రక్షణ కల్పిస్తుంది.

NSD

**EARLY JAISHANKAR - BHARAT AT 100 SUMMIT**

భారతదేశం కేవలం ఇతర ఆర్థిక వ్యవస్థలకు వినియోగదారుల మార్కెట్‌గా ఉండాలని కోరుకోవడం లేదని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. 'ఫ్యూయలింగ్ భారత్ గ్లోబల్ రైజ్ ' అనే అంశంపై న్యూఢిల్లీలో జరిగిన భారత్ 100 సదస్సులో డాక్టర్ జైశంకర్ ప్రసంగిస్తూ, గ్లోబల్ సమ్మేళనాలు , పరిశ్రమలు కేవలం మార్కెట్ కోసమే కాకుండా భారత్ ప్రతిభను చూసి కూడా వస్తున్నాయని అన్నారు. చైనా తో భారతదేశం ఆరోగ్యకరమైన వాణిజ్య సంబంధాన్ని కోరుకుంటోందని , అయితే ఆ దేశంపై మాత్రమే ఆధారపడకూడదని భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రష్యా నుండి దిగుమతుల గురించి జై శంకర్ మాట్లాడుతూ...

భారతదేశంలో లేని సహజ వనరుల కోసం ఆస్ట్రేలియా , బ్రెజిల్, ఇండోనేషియాతో పాటు రష్యా విశ్వసనీయ భాగస్వామిగా ఉందని అన్నారు.

NSD

**SANJIO : MEENU EPP 05.12.2024**
**EVE PARLIAMENT**

Lok Sabha has been adjourned for the day following opposition ruckus after BJP MP Nishikant Dubey made certain allegations against top Congress leaders as well as on the issue of Sambhal violence. During the Zero Hour, Mr. Dubey, while citing a report by a French publication, said such forces are trying to derail the Indian Parliament and the country's economy. He alleged that Congress leaders including Rahul Gandhi and Priyanka Gandhi and some other opposition leaders post such reports on their social media handles. The Members from Congress, DMK and others created uproar in the House on the issue of alleged bribery charges against a prominent business group and on Sambhal violence. As the ruckus continued in the House, the Speaker adjourned the House till 2 PM, and later till 3 PM. When the house met at 3 PM, Railways Minister Ashwini Vaishaw tried to reply on Railways (Amendment) Bill, 2024, but opposition MPs continued the uproar and the House was adjourned for the day.

In the Rajya Sabha also the issue of a report by a French publication was raised. During the Zero Hour, BJP MP Sudhanshu Trivedi raised the issue alleging suspicious attacks on national interest from abroad. He said in the last three years, whenever Parliament session takes place, such reports appear. He added that since India set the goal of becoming a Viksit Bharat, several foreign activities have targeted India's economic, moral, and social aspects. When Mr Trivedi was raising the issue, Chairman Jagdeep Dhankhar said it is a serious matter and allowed him to speak beyond the stipulated time. The opposition members objected to the decision. The Chairman assured opposition members that they will also be allowed to speak. As noisy scenes prevailed, the Chairman adjourned the House till 12 noon. Proceedings of the Upper House is still going on.

**<><>PARLIAMENT**

**TEAM/1742**

**PKM::KR DP-I 05.12.2024**
**PRESIDENT-ODISHA**

President Droupadi Murmu today called upon agricultural scientists to devise new plans in accordance with the present time to protect the farmers from challenges like natural disasters, climate change and mis-utilisation of natural resources. She said the latest drone technology, remote sensing, artificial intelligence and nano technology must be used to empower the field of agriculture and agriculturists. Addressing the 40th convocation of Odisha University of Agriculture and Technology in Bhubaneswar this morning, the President said agricultural scientists must focus on preservation of soil health, environment , soil conservation and proper utilisation of natural resources while devising new plans for the country. She said India has achieved tremendous growth in the field of agriculture in the last few decades and it is exporting food grains and agricultural instruments to other countries.  President Murmu  also said India can further increase agricultural production as it has a pro-agriculture climate, skilled manpower, fertile land and latest technology. She said the country can achieve the goal of being a developed nation by 2047 only with the betterment of agriculture and agriculturists.

The President, who is on a five-day visit to her home state Odisha from Tuesday, is scheduled to inaugurate a new judicial complex in Bhubaneswar this afternoon.

**<><><>PRAKASH DASH/BHUBANESWAR/MAIL/1229 HRS.**

**SANJIO EP-I 05.12.2024**

**REV EVE MAHA-SWEARING-IN EARLY**

BJP leader Devendra Fadnavis today took oath as the chief minister of the Maharashtra along with two deputy chief ministers, Shiv Sena's Eknath Shinde and Nationalist Congress Party's (NCP's) Ajit Pawar. The BJP-Shiv Sena-NCP combine had secured a landslide victory in the recently held Maharashtra Assembly elections, winning 230 out of 288 seats. The grand swearing-in ceremony held at Azad Maidan in Mumbai where Maharashtra Governor C. P. Radhakrishnan administered the oath of office and secrecy to the chief minister and the two deputy chief ministers.  Prime Minister Narendra Modi, Senior Union Ministers, Governors, Chief Ministers of NDA-ruled states, party officials, and leaders of Mahayuti attended the ceremony.

**<><><> NET/1753 HRS.**

**SANJIO : MEENU EP-I 05.12.2024**

**PM BHUTAN (WITH V/C)**

Bhutan's King Jigme Khesar Namgyel Wangchuck and Queen Jetsun Pema Wangchuck today met Prime Minister Narendra Modi in New Delhi. During the meeting, Mr. Modi admired Jigme Khesar Namgyel Wangchuck's vision for Bhutan's progress and regional development. In a social media post, the Prime Minister said, both the countries are committed to advancing the unique and enduring partnership between India and Bhutan. Bhutan's King Jigme Khesar Namgyel Wangchuck, and Queen Jetsun Pema Wangchuck reached New Delhi this morning on a two day visit to India. External Affairs Minister Dr. S.Jaishankar received them at the airport.

**<><>BHUPENDRA/SUPARNA/1802 hrs**

**SANJIO EP-I 05-12-24**

**REV EVE ISRO - PSLV C59 LAUNCH**

ISRO today **successfully** launched PSLV C 59 launch vehicle carring PROBA 3 spacecraft into a highly elliptical orbit at Satish Dhawan Space Centre in Sriharikota. It lifted off at 16.04 hours from the first launch pad at the spaceport in Sriharikota Range. After the launch, ISRO on social media platform 'X' said, PSLV-C59 has successfully soared into the skies, marking the commencement of a global mission led by NewSpace India Limited, with ISRO's technical expertise, to deploy European Space Agency's groundbreaking PROBA-3 satellites.

PROBA 3 is an in orbit demonstration mission of the European Space Agency. It consists of two spacecraft which will be launched together in a stacked configuration. The mission will demonstrate new technologies for precise satellite positioning, formation flying, acquisition and proximity operations.

The successful launch today marks a significant milestone in commercial ventures engineered by ISRO. Today's launch demonstrated precisely the formation flying capabilities of ISRO through its technological prowess. PSLV C 59 reached the intended orbit 18 minutes after liftoff and two mini satellites with a combined weight of 545 kgs were placed 600 kms above Earth. The two satellites will fly in close formation to study the Sun's outer atmosphere, known as Corona. Proba 3 is the second satellite of the European Space agency to be launched by the Indian rocket. NewSpace India Limited is the commercial arm of ISRO.

**<<<>>> NET/ 1712**

**EARLY JAISHANKAR - BHARAT AT 100 SUMMIT**

External Affairs Minister Dr S Jaishankar today said that India does not want to simply be a consumer market for other economies. Addressing the Bharat at 100 Summit in New Delhi on the theme of 'Fuelling Bharat's Global Rise', Dr Jaishankar said that global conglomerates and industries are coming to India not just for its market but also its talent. On China, the minister said that India wants a healthy trade relationship with it but does not want to be dependent upon it. Talking about imports from Russia, the Minister said that the European nation is a trusted partner along with Australia, Brazil and Indonesia for natural resources that India lacks. He highlighted that with Russia's trade attention shifting away from West in the past few years, India has been pressing Russian leadership to improve their trade in pharma, marine and agriculture.

**<><>ADARSH/PHONE/1357**

**SANJIO : MEENU DPP 05.12.2024**

**RS-VAYUYAN VIDHEYAK**

The Rajya Sabha today resumed discussion on the Bharatiya Vayuyan Vidheyak 2024. The Lok Sabha has already passed the Bill in the Monsoon session this year. The Bill empowers the Central Government to make rules regulating the design, manufacture, maintenance, sale, export, or import of any aircraft and to secure the safety of aircraft operations. The Bill is also aimed at empowering the government to make rules for the investigation of any air accident or incident. Participating in the discussion, Shambhu Sharan of BJP said, a lot of development has taken place in the aviation sector. He said, the number of airports in the country in 2014 was 74, which has increased to 157 in 2024. Mr Sharan said the number of domestic air passengers has doubled in the last ten years. Earlier, moving the Bill last Tuesday, Civil Aviation Minister K Rammohan Naidu had said, the Bill defines design, manufacturing and maintenance of aircraft which will help the civil aviation industry with a legal framework. He said the Bill will replace the Aircraft Act, 1934 which has been amended 21 times. Mr Naidu said, India is one of the fastest-growing civil aviation markets in the world. The discussion on the Bill is underway.

**<><><>Parliament Team/1558**

**SANJIO EP-II 05-12-2024**

**RUSSIA- N. KOREA TREATY**

The Comprehensive Strategic Partnership Treaty agreed by the leaders of North Korea and Russia in June came into force from yesterday with the exchange of ratification instruments in Moscow. North Korea's KCNA news agency reported today that it aims to accelerate the establishment of a multipolar world order free from domination and hegemony. The treaty, signed during Russian President Valadimir Putin's June visit to Pyongyang, includes a mutual defense pact for military aid against armed aggression.

**<><><>GK/NET/1700 HRS**